28–05–2020

అమరావతి

- సీఎంయాప్, ఫాంగేట్ వద్ద కొనుగోళ్లపై ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ సమీక్ష
- సీఎంయాప్ పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించిన ముఖ్యమంత్రి
- కృష్ణాజిల్లా కంకిపాడు డీసీఎంఎస్‌పరిధిలో రైతునుంచి మొక్కజొన్న కొనుగోలు
- క్వింటాలు రూ.1760 చొప్పున కనీస మద్దతు ధరతో 57.5 క్వింటాళ్లు కొనుగోలు
- రైతు బ్యాంకు ఖాతాకు రూ. 1,01,200లు జమ
- మే 30న రైతు భరోసా కేంద్రం ప్రారంభం, అదే రోజు సీఎంయాప్ కూడా ప్రారంభం

అమరావతి: రాష్ట్ర వ్యవసాయ రంగంలో మరో విప్లవాత్మక మార్పునకు ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. క్షేత్రస్థాయిలో పంటలకు దక్కుతున్న ధరలు, ఆమేరకు మార్కెట్‌లో జోక్యంద్వారా ధరల స్థిరీకరణకు ఉద్దేశించిన సీఎంయాప్ ( కాంప్రహెన్సివ్ మానిటరింగ్ ఆఫ్ అగ్రికల్చర్ ప్రైస్ అండ్ ప్రొక్యూర్ మెంట్) పనితీరును సీఎం స్వయంగా పర్యవేక్షించారు. మొక్కజొన్న కనీస మద్దతు ధరకన్నా రూ.100లు తక్కువ ధర ఆమండలంలో ఉందంటూ సీఎంయాప్‌లో పొందుపరిచిన డేటా ఆధారంగా కృష్ణాజిల్లా కంకిపాడు డీసీఎంస్ పరిధిలో రైతు నుంచి మార్కెటింగ్‌శాఖ తరఫున కొనుగోలు చేశారు. ముఖ్యమంత్రి స్వయంగా ప్రయోగాత్మకంగా చేసిన ఈ కొనుగోలుకు సంబంధించి ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించారు. మే 30న రైతు భరోసా కేంద్రాల ప్రారంభంతోపాటు.. సీఎంయాప్‌కూడా ప్రారంభం అవుతోంది.

మార్కెట్ ఇంటెలిజెన్స్‌తోపాటు, ఆ సమాచారం ఆధారంగా కనీస గిట్టుబాటు దొరకని ప్రాంతాల్లో రైతులను ఆదుకునే చర్యలపై సీఎం సమీక్షించారు. రాష్ట్రవ్యవసాయరంగంలో ప్రారంభించనున్న రైతు భరోసా కేంద్రాలతోపాటు, మార్కెట్‌ఇంటెలిజెన్స్, ధరల స్థిరీకరణకోసం ఏర్పాటు చేసుకున్న సీఎంయాప్‌ల ద్వారా విప్లవ్మాతక మార్పులకు శ్రీకారం చుడతాయన్నారు. ఏ గ్రామంలోనైనా పంటలకు ఇబ్బంది ఉందనే సమాచారం తెలియగానే వెంటనే స్పందించాలన్నారు. కనీస గిట్టుబాటు ధరకన్నా తక్కువ ధర వస్తున్నప్పుడు వెంటనే జోక్యంచేసుకుని ఫాంగేట్ వద్దే కొనుగోళ్లు జరపాలని ఆదేశించారు. ఇందులో

అనుసరించాల్సిన విధివిధానాలపై ఒక ఎస్‌ఓపీని సిద్ధంచేసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. పంటలు, వాటి ధరలపై విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు సమాచారాన్ని నమోదు చేయడం, నమోదుచేసిన వెంటనే.. సంబంధిత జేసీ సహా, అధికారులు వెంటనే స్పందించిన రైతును ఆదుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. రైతులకు నాణ్యమైన సేవలు అందించడం, సమస్య పరిష్కారంలో వేగం చూపడం ఈరెండూ రైతు భరోసాకేంద్రాలు చూస్తున్న జేసీ ప్రధాన కర్తవ్యం కావాలని సీఎం నిర్దేశించారు. మార్కెటింగ్‌శాఖ జోక్యం చేసుకున్నతర్వాత కూడా పంటలకు సంబంధించి ధర పెరిగిందా? లేదా? అన్నదానిపై పరిశీలన ఉండాలని, అప్పటికీ రైతుకు కనీసగిట్టుబాటు ధర రాకపోతే తీసుకోవాల్సిన చర్యలన్నీ తీసుకోవడంద్వారా మార్కెట్లో మళ్లీ ధరల స్థిరీకరణ తీసుకురావాలని సీఎం చెప్పారు. ప్రభుత్వం నుంచి కనీసం 30 శాతం పంటలను కొనుగోలు చేయాలని, ఈ లక్ష్యం క్రమేణా గ్రామస్థాయికి చేరాలని సీఎం స్పష్టంచేశారు. కొనుగోలు చేసిన పంటలకు సంబంధించికూడా ఎన్నిరోజుల్లోగా చెల్లింపులు చేస్తామనే విషయాన్ని కూడా స్పష్టంగా చెప్పాలని, కనీసం 10 రోజల్లోగా చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. గ్రామస్థాయిలో పంటలను గ్రేడింగ్, సార్టింగ్, ప్యాకింగ్ చేసే సదుపాయాలతోపాటు కోల్డ్‌స్టోరేజీలు, గోడౌన్లును గ్రామస్థాయిలో ఏర్పాటు చేసే దిశగా అడుగులు ముందుకేయాలన్నారు. తద్వారా జనతాబజార్లలో రైతులనుంచి సేకరించే వస్తువులు నాణ్యంగా ఉంటాయని సీఎం చెప్పారు. సీఎంయాప్‌ద్వారా వస్తున్న డేటాను ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను అధిగమించుకుంటూ సీఎం ముందుకెళ్లాలన్నారు.

సీఎంయాప్‌పై మండలానికి ముగ్గురు చొప్పున వీఏఏలకు మాస్టర్ ట్రైనర్లగా శిక్షణ ఇచ్చిన తర్వాత, వారిచేత మిగిలినవారికి శిక్షణ ఇప్పించాలన్నారు. ఈనెల 30న ప్రారంభం కానున్న వైయస్సార్ ఆర్బీకేల వద్ద పంటల కనీస మద్దతు ధరల పట్టిక ఉంచాలని, వీఏఏలు సీఎంయాప్‌ను డౌన్‌లోడ్ చేశారా లేదా చూసుకోవాలని సీఎం అన్నారు. అలాగే రైతు భరోసాకేంద్రాల్లో ఇంటర్నెట్ కనెక్షన్‌ఉందా? లేదా చూసుకోవాలని, కియోస్క్‌లు సరిగ్గా పనిచేస్తున్నాయా లేదా?అన్నదానిపై పరిశీలన చేయాలన్నారు. నెలరోజుల తర్వాత కూడా సీఎంయాప్‌పై మరోసారి సమీక్షచేసుకుని లోపాలు గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు

**ప్రయోగాత్మకంగా సీఎంయాప్ పరిశీలన:**

సీఎంయాప్ పనితీరును అధికారులు సీఎంకు వివరించారు. ఇదే సమయంలో ప్రయోగాత్మకంగా ఎలా పనిచేస్తున్నందన్నదానిపై ఒక రైతునుంచి మొక్కజొన్నను కొనుగోలుచేశారు. రాష్ట్రవ్యాప్తంగా విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు నమోదుచేసిన సమాచారం ఆధారంగా కృష్ణాజిల్లా మంతెన గ్రామంలో మొక్కజొన్న కనీస మద్దతు ధర రూ.1760 అయితే, 1600 మాత్రమే క్వింటాలుకు లభిస్తుందని అక్కడ వీఏఏ నమోదుచేశారు. వెంటనే ఆ రైతు వద్దనున్న 57.5 క్వింటాలు మొక్కజొన్నను కనీస మద్దతు ధర రూ.1760 చొప్పున, 1,01,200 కొనుగోలుచేశారు. ఈడబ్బు ఆధార్ అనుసంధానంచేసిన అక్కౌంటులో వేశారు. ఆన్‌లైన్ ద్వారా జరిగిన ఈ మొత్తం ప్రక్రియను ముఖ్యమంత్రి స్వయంగా పరిశీలించారు. కొన్నిమార్పులు, చేర్పులు సూచించారు. సీఎంయాప్‌పై నిరంతర పరిశీలన, పర్యవేక్షణ ద్వారా ఆ విధానాన్ని బలోపేతం చేయాలని, ఎప్పటికప్పుడు వచ్చే సమస్యలను నివారించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్షలో వ్యవసాయశాఖ మంత్రి కురసాల కన్నబాబు, అగ్రికల్చర్ మిషన్ వైస్ ఛైర్మన్ ఎంవీఎస్ నాగిరెడ్డి, వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.